నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023

KHAMMAM

పేజీలు : 12
PAGES



దహనం అవుతున్న రావణాసురుడు

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వైభవంగా విజయదశమి వేడుకలు
- శమీ పూజ, రావణ దహనం కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యేలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు
- దసరా సంబురాల్లో మునిగితేలిన ప్రజలు



ఖమ్మం : రావణదహనం చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ దంపతులు

# విజయోస్తు..

-మధ్య పేజీలో..

విజయదశమి వేడుకలను ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. దుష్ట శక్తులపై జగజ్జనని సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇళ్ల ముంగిళ్లను పూలమాలలు, మామిడి తోరణాలు, రంగురంగుల ముగ్గులతో అలంకరించిన మహిళలు కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. హోమాలు, కుంకుమ పూజల్లో పాల్గొని భక్తిభావంతో అమ్మవారిని కొలిచారు. సాయంత్రం తమ తమ ప్రాంతాల్లో శమీ, దుర్గాదేవి పూజల్లో పాల్గొనడంతోపాటు పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. రావణ దహనం కార్యక్రమాన్ని వేలాదిగా తరలివచ్చి తిలకించారు. ఖమ్మంలో స్తంభాద్రి సమితి ఆధ్వర్యంలో రావణాసుర దహనం, జమ్మి చెట్టు, దుర్గాదేవి పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, బానోతు హరిప్రియానాయక్, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ తమ తమ నియోజకవర్గాల్లో పూజలు, హోమాల్లో పాల్గొన్నారు.

*– ఖమ్మం, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కాంగ్రెస్ హామీలు నీటిమూటలే...



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

- పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- రామానగరంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పంపిణీ
- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన సండ్ర

8




# అన్నింటా ఫస్టే

## పకడ్బందీ ప్రణాళికతో ఎన్నికల ప్రచారంలో అగ్రభాగాన బీఆర్ఎస్

- పార్టీ విజయానికి అభ్యర్థులతోపాటు శ్రమిస్తున్న ఇన్‌చార్జ్‌లు
- నియోజకవర్గాల్లో సమన్వయంతో ముందుకెళ్తున్న ప్రత్యేక కమిటీల బాధ్యులు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో ఇంకా కొలిక్కిరాని అభ్యర్థుల జాబితా
- ఆశావహులకు మద్దతుగా ప్రచారం చేయలేమంటున్న సీనియర్లు
- కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారయ్యేలోపే బీఆర్ఎస్ ఫస్ట్ రౌండ్ ప్రచారం పూర్తి

మధ్య పేజీలో..



కారు.. ప్రచార జోరు సాగిస్తోంది. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పదికి పది స్థానాలు దక్కించుకునేందుకు వ్యూహంతో ముందుకెళ్తోంది. సీఎం కేసీఆర్ పది నియోజకవర్గాలకు ఒకేసారి అభ్యర్థులను ప్రకటించడంతో వారంతా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలను ఇంటింటికీ తిరిగి వివరిస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు సైతం అభ్యర్థులతో కలిసి ప్రచార పర్వాన్ని ఉరకలెత్తిస్తున్నారు. అభ్యర్థులు ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొంటూ విస్తృత ప్రచారం చేస్తుండగా.. వారి కుటుంబ సభ్యులు కూడా తమదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రత్యర్థి రాజకీయ నాయకుల మాటలకు దీటుగా సమాధానం చెబుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఎంత జరిగిందో చూపిస్తామంటూ సవాళ్లు విసురుతున్నారు.

**- ఖమ్మం, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# పనిచేసేటోళ్లనే గెలిపించాలి..

8

మూడుసార్లు గెలిచినా ప్రజలను పట్టించుకోలేదు... ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు
మధిరలో ఇంటింటి ప్రచారం.. ఘనస్వాగతం పలికిన ఓటర్లు



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరికలు

8వ పేజీలో

కొత్త కొత్తూరు నుంచి బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు
స్వాగతం పలికిన ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాళ



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాళ